17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 09 మార్చి 2024
పేజీలు : 8

# హర హర మహాదేవ.. శంభో శంకర

- శివనామ స్మరణతో మార్మోగిన కీసరగుట్ట పుణ్యక్షేత్రం
- స్వామివారి సేవలో మల్కాజ్గిరి భాజపా పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ దంపతులు
- మేడ్చల్ జడ్పీ చైర్మన్, చామకూర మల్లారెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్ పలువురు
- జాతరలో పోలీసుల గట్టి బందోబస్తు
- సరైన సౌకర్యాలు లేక భక్తుల ఇక్కట్లు, కనీసం పట్టించుకునే వారే కరువు



కీసర,మేజర్‌న్యూస్ ః కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తుల శివనామ స్మరణలతో మార్మోగిపోయింది. మాఘ బహుళ ద్వాదశి మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తులు తెలవారుజామునుండే నగరంలోని పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున్న తరలివచ్చారు. భక్తుల రద్దీ ని దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాటు చేసి క్యూలైన్లలో భక్తులు భారులు తీరి భక్తితో హర హర మహాదేవా శంభో శంకర అంటూ దర్శిం చుకున్నారు. స్వామివారి వామ భాగంలోని శ్రీమారుతి మిగతా 2లో

# భక్తి శ్రద్ధలతో... మహా శివరాత్రి ఉత్సవం



- భక్తులతో కిటకిటాడిన రాజరాజేశ్వరస్వామి ఆలయం
- స్వామివారిని దర్శించకున్న ప్రముఖులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 08) : మహాశివ రాత్రి సందర్భంగా మహేశ్వరం మండలలంలోని అన్ని గ్రామాల తో పాటు మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరాలయం లకు శుక్రవారం ఉదయం నుండే భక్తులతో కిటకిటాడా యి. శివ నామ స్మరణతో ఆలయాలు మారుమ్రెగాయి. శ్రీ రాజ రాజేశ్వర ఆల యంలోమాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, అనితారెడ్డి,చేవేళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ నాయ కులు అందెల శ్రీరాములు యాదవ్, టి ఆచారి, కదారి జంగయ్య, దేవేందర్ రెడ్డి, నాగారం ఎంపీటీసీ కుండె వెంకటేష్, మహేశ్వరం కోర్టు జడ్జీ అపర్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆల య కమిటీ వారిని సన్మానించి జ్ఞాపికను అందజేశాను. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అల్లే కుమర్, ఇంచార్జీ ఎంపీపీ సునితాఆంధ్యానాయక్, ఎంపీ టీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, ఆల య డైరెక్టర్లు రాజేష్, జగన్, రాజేష్, ఏ.సాయిలు, కన్నయ్య, శ్రీశైలం, మాజీ ఆలయ కమిటీ ఛైర్మన్‌లు కూన యాదయ్య, ఈశ్వర్, మునగా పాటి నవీన్, కాకి కుమార్, సుధీర్ గౌడ్, నాయకులు కర్రోళ్ల చంద్రయ్యముదిరాజ్,ఆనందం, పూర్ణ చంద్రరెడ్డి, దోమ శ్రీనివాస్‌రెడ్డి సూర్యనారాయణ, ఏకలవ్వ,జంగయ్య, సత్యనారయణ, పరమేష్, మాక్కజీ, బిక్షపతి, సత్తయ్య, అశోక్, శ్రావణ్, మల్లేష్, రాజు, యాద య్యగౌడ్, కటికల మైసయ్య,శ్రీకాంత్, మల్లేష్, ఈఓ మురళీ కృష్ణ, పూజరులు వీరేశం,కుమర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి ఎంపీపీ కొప్పు సుకన్య





యాచారం, మేజర్‌న్యూస్ (మార్చి 08) : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. శనివారం అనంతరం ఆమె మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా. సామాజికంగా. రాజకీయంగా ఎదగాలని సూచించారు. పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించాలని కోరారు. యాచారం ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ లకు శాలువాతో సన్మానించారు. అదేవిధంగా యాచారం గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువతో సన్మానించారు. ప్రజలకి సేవ చేయడంలో మహిళా నర్సులు వారి సేవలను గుర్తించారు. మహిళలు బాగా చదువుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఉద్యోగరీత్యా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల భూములను దోచుకున్న మల్లారెడ్డికి

## కాంగ్రెస్ పార్టీలోకి అనుమతి లేదు

- మైనంపల్లి హనుమంతరావు
- అనేక అక్రమాలకు పాల్పడ్డ మల్లారెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వం
- ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- మైనంపల్లి హనుమంతరావు
- కేసీఆర్ చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా బయటపెడతాం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 8) : అధికార దాహంతో మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రభుత్వ భూములను కబ్జా చేసి అనేక అక్రమాలకు పాల్పడ్డాడని కబ్జా చేసిన భూములను ప్రజలకు పంచితే కాంగ్రెస్ పార్టీలోకి రానిస్తామని మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అన్నారు. శుక్రవారం గుండ్లపోచంపల్లి పరిధిలో నేడు జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాదివేన సభ ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే మల్లారెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రెండు రోజుల క్రితం దుందిగల్ మున్సిపాలిటీ పరిదిలోని దామర చెరువులోని 8 ఎకరాల భూమిలో మల్కాజ్ గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి చెందిన కళాశాలకు చెందిన భవనాలు చెరువు భూమిని అక్రమంగా కబ్జా చేసి నిర్మణాలు చేసారని అధికారులు కూల్చివేశారు. దీంతో కొందరు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని ఈ చర్యలు చేస్తుందని ఆరోపణలు చేస్తున్నారు. కానీ ఆరోపణలు చేస్తున్న వారే గతంలో ఇవే నిర్మాణాలు అక్రమంగా నిర్మించారని కుత్బుల్లాపూర్ మండలానికి చెందిన కొందరు నేతలు జేఏసీగా ఏర్పడి 2011 సంవత్సరంలో కోర్టులో పిల్ వేయడం జరిగిందని గుర్తు చేశారు. అప్పటి ఫిర్యాదుల మేరకు జిల్లా అధికారులు కూల్చివేతలు చేసారని ఇందులో కక్షపూరిత చర్యలు ఏమి లేవన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మైనంపల్లి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అనేక ప్రభుత్వ భూములను స్వాహా చేసారని, కేసీఆర్ చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా బయటపెడతామని హెచ్చరించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలో గిరిజనుల భూములను దోచుకున్న ద్రోహి అని అలాంటి అవినీతి పరుడుకి కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదన్నారు. ముసలి కన్నీరు కారుస్తూ దొడ్డిదారిన కాంగ్రెస్ పార్టీలోకి రావాలనే ప్రయత్నాలు మల్లారెడ్డి మానుకుంటే మంచిదని మైనంపల్లి హితవు పలికారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి మూడు నెలలు గడవకముందే ఓటమిని జీర్ణించుకోలేక మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి చూస్తున్నాడన్నారు. డబ్బులతో అన్ని నడుస్తాయి అనుకుంటున్న మల్లారెడ్డి ఆటలు ఇక సాగవని పాలు, పూలు అమ్మిన మల్లారెడ్డిని మళ్ళీ అక్కడికే పంపిస్తామని మల్లారెడ్డి చేసిన అవినీతి అక్రమాలకు అన్ని బయటపెట్టి జైలుకు పంపిస్తామని మైనంపల్లి హన్మంత రావు హెచ్చరించారు. శనివారం సాయంత్రం జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గల నుండి కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పార్టీ ఎవరిని నిర్ణయించిన మల్కాజిగిరిలో మిగతా 2లో

# గిరిజనుల భూములను దోచుకున్న మల్లారెడ్డికి కాంగ్రెస్ పార్టీలోకి అనుమతి లేదు

మొదటిపేజీ తరువాయి... కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేశ్ యాదవ్లతో పాటు నాయకులు మేడ్చల్ మాజీ జడ్పీటీసీ, గుండ్ల పోచంపల్లి కౌన్సిలర్ సాయి పేట శ్రీనివాస్, మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉదండపురం సత్యనారాయణలతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దాసర్లపల్లిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కందుకూరు, మేజర్న్యూస్ (మార్చి 08): కందుకూరు మండలంలోని దాసర్లపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు, దాసర్లపల్లి ఎంపీటీసీ తాండ్ర ఇందిరదేవేందర్ మహిళలతో కలిసి కేక్కట్ చేసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఇందిర మాట్లాడుతూ.. సమాజంలో లింగ బేధం లేకుండా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుకూలంగా చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. తమ హక్కుల కోసం ఐకమత్యంతో తమ సమస్యలను సాధించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## నవతరం యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలు

కందుకూరు, మేజర్న్యూస్ (మార్చి 08) : కందుకూరు మండల కేంద్రం నవరతం యూత్ ఆధ్వర్యంలో వాలీ బాల్ క్రీడలు నిర్వహించారు. మహ శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలో బొద్దు లూరి భాస్కర్రావు జ్ఞాపకార్థంగా వారి బొద్దులూరి సుమంత్ బహుమతులు ప్రకటించారు. మొదటి స్థానంలో నిలిచిన దిలీప్ టీమ్కు 5,555



రూపాయలు, రెండవ స్థానంలో నిలిచిన ఎండి. అజీజ్ టీమ్కు 2,222 నగదు బహుమతితో పాటు షీల్డ్లు అందించారు. కార్యక్రమంలో నవతరం యూత్ అధ్యక్షుడు ఎం.మహేందర్రెడ్డి, మాజీ అధ్యక్షులు తాళ్ల కార్తిక్, బొక్క దీక్షిత్రెడ్డి, ఎండి అజీజ్, యూత్ సభ్యులు రాజశేఖర్ గుప్త, మల్లేష్, గణేష్, సాయికుమార్, రాజశేఖర్రెడ్డి, మహేందర్, చోటు, నాగార్జున, దిలీప్, గౌతమ్, మనోహర్, నవీన్ శివ, సురి తదితరులు పాల్గొన్నారు.


IN THE COURT OF THE M.A.C.T.-CUM-I ADDL. DISTRICT JUDGE AT MAHABUBNAGAR
O.P.No. 551 of 2015
Between:
Ramulu Goud and another ...Petitioners/Petitioners
And
K.Ramesh & others ...Respondents/Respondents
To
Sri Prakash Godhale S/o G.Vithal Rao, age Major , Occ Owner of Lorry bearing No. AP 09 TA o459, R/o H.No.1-19, Turkayamjal, Hayathnagar, Ranga Reddy District.
WHEREAS the above Petitioner has filed above O.P. against you and others U/Sec. 166 of M.V.Act, 1988 R/W Rule 514 of M.V. Rules for compensation. The said O.P. stands posted on 28-03-2024 for your appearance. You are hereby directed to appear before the above Court on said date at 10-30 a.m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE COURT //
Date: 07-03-2024
Counsel for Petitioner
SRIDHAR RAO
B.A.LL.B.
H.No. 1-3-127/304, Sree Shyam Nivas Apartment, Rajendranagar, Mahabubnagar -509002.
(Cell Nos. 9440930633)



IN THE COURT OF THE M.A.C.T.-CUM-I ADDL. DISTRICT JUDGE AT MAHABUBNAGAR
O.P.No. 550 of 2015
Between:
Smt.D.Shalini and Others ...Petitioners/Petitioners
And
K.Ramesh & others ...Respondents/Respondents
To
Sri Prakash Godhale S/o G.Vithal Rao, age Major , Occ Owner of Lorry bearing No. AP 09 TA o459, R/o H.No.1-19, Turkayamjal, Hayathnagar, Ranga Reddy District.
WHEREAS the above Petitioner has filed above O.P. against you and others U/Sec. 166 of M.V.Act, 1988 R/W Rule 514 of M.V. Rules for compensation. The said O.P. stands posted on 28-03-2024 for your appearance. You are hereby directed to appear before the above Court on said date at 10-30 a.m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE COURT //
Date: 07-03-2024
Counsel for Petitioner
SRIDHAR RAO
B.A.LL.B.
H.No. 1-3-127/304, Sree Shyam Nivas Apartment, Rajendranagar, Mahabubnagar -509002.
(Cell Nos. 9440930633)



IN THE COURT OF THE M.A.C.T.-CUM-I ADDL. DISTRICT JUDGE AT MAHABUBNAGAR
O.P.No. 582 of 2015
Between:
Ramulu Goud ...Petitioners/Petitioners
And
K.Ramesh & others ...Respondents/Respondents
To
Sri Prakash Godhale S/o G.Vithal Rao, age Major , Occ Owner of Lorry bearing No. AP 09 TA o459, R/o H.No.1-19, Turkayamjal, Hayathnagar, Ranga Reddy District.
WHEREAS the above Petitioner has filed above O.P. against you and others U/Sec. 166 of M.V.Act, 1988 R/W Rule 514 of M.V. Rules for compensation. The said O.P. stands posted on 28-03-2024 for your appearance. You are hereby directed to appear before the above Court on said date at 10-30 a.m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE COURT //
Date: 07-03-2024
Counsel for Petitioner
SRIDHAR RAO
B.A.LL.B.
H.No. 1-3-127/304, Sree Shyam Nivas Apartment, Rajendranagar, Mahabubnagar -509002.
(Cell Nos. 9440930633)


# హర హర మహాదేవ.. శంభో శంకర





మొదటిపేజీ తరువాయి... విశ్వేశ్వరాలయంను దర్శించుకొని అక్కన్న మాదన్నలో ఆలయ ముఖద్వారం ముందున్న 101శివలింగాలకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.
వైభవంగా శ్రీభవాని శివదుర్గా రామలింగేశ్వర స్వామివారి కళ్యాణం...
శ్రీ భవాని శివదుర్గా శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండుగలా జరిగింది. గురువారం రాత్రి ప్రభుత్వపరంగా స్వామివారికి పట్టువస్త్రాలను జిల్లా పరిషత్ ఛైర్మన్ శరత్చంద్రారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిల దంపతులు అందజేశారు. స్వామివారి ఉత్సవ విగ్రహవిగ్రహాలకు పట్టు వస్త్రాలను అలంకరించిన వేధపండితులు స్వామివారి కళ్యాణం వేధ మంత్రోచ్చరణాల మధ్య వైభవంగా జరిపించారు. ఈ మహోత్సవంలో కీసరగుట్ట ఆలయ ఛైర్మన్ తటాకం నాలింగం శర్మ దంపుతులు, ట్రాస్ట్ భోర్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వామివారి సేవల్లో ప్రముఖులు

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వర స్వామివారిని జిల్లా పరిషత్ ఛైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్రెడ్డి, మల్కాజ్గిరి భాజాపా పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ దంపతులు, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, టిపిసిసి ప్రచార కమిటి ఛైర్మన్ తీన్మార్ మల్లన్నలతో పాటు పలువురు న్యాయమూర్తులు, రాజకీయ ప్రముఖులు, రాష్ట్ర అధికారులు దర్శించుకున్నారు. వారందరికి యాగశాల్లో ఆలయ ఛైర్మన్ తటాకం నాగలింగం శర్మ స్వామివారి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.





# కన్నులపండువగా స్వామివారి కళ్యాణం



- గోవింద నామస్మరణతో మార్మోగిన దేవాలయం
- శివాలయాల్లో శివుడికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

చేవెళ్ల, మేజర్న్యూస్ (మార్చి 08) : చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారు జాము నుంచే శివాలయాల్లో భక్తుల తాకిడి నెలకొంది. మహాశివరాత్రి పర్వదినానం సందర్భంగా ఉపవాస దీక్షలు పాటించిన భక్తులు ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకుని ఉపవాస దీక్షలు చేపట్టారు. సాయంత్రం వేళలో ఉపవాస దీక్షలు విరమించేందుకు శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం ఆవరణలోని శివాలయంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉపవాస దీక్షలు విరమించి మొక్కులు చెల్లించి శివలింగానికి అభిషేకాలు, పూజలు చేసి దర్శించుకున్నారు.

కన్నులపండువగా స్వామివారి కళ్యాణం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర దేవాలయంలో స్వామివారి కళ్యాణోత్సవాన్ని దేవస్థానం ధర్మకర్తలు శ్రీకాంత్చారి, శ్రీపాద్ చారి ఆధ్వర్యంలో కన్నులపండువగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలతో కళ్యాణ మండపానికి తీసుకువచ్చి వేధడితుల మంత్రోచ్చరణలతో, మంగళవాయిద్యాలతో ఆలయ పూజారులు కళ్యాణాన్ని కమనీయంగా జరిపించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారి కళ్యాణానికి వచ్చిన భక్తులు కట్నకానుకలు సమర్పించుకున్నారు. గోవిందనామస్మరణతో దేవాలయం మర్మోగింది. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా దేవస్థానం కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, మహిళాలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# నేడు కండ్లకోయకు సీఎం

● సీఎం హోదాలో మొదటిసారి రేవంత్ రెడ్డి మేడ్చల్‌కు రాక ● సీఎం సార్ మీకు మేడ్చల్ ప్రజల విన్నపాలు వినండి ● పేరుకే జిల్లా... కలెక్టరేట్ కార్యాలయం మరోచోట ● జిల్లా న్యాయస్థానాల కోర్టును మేడ్చల్‌లోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి ● మురుగునీరు శుద్ధి ప్లాంట్ కోసం నిధులు కేటాయించండి ● పరిశ్రమల వ్యర్థ జలాలతో అండర్ గ్రౌండ్ వాటర్ కలుషితం ● మేడ్చల్ పోలీస్ క్వార్టర్స్‌ను ఆధునికరించాలి





మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు కేటాయించిన ఇంటిని
ఏసీపీ కార్యాలయానికి కేటాయించిన దృశ్యం

మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 8) :
మేడ్చల్ మల్కాజ్ గిరి మాజీ పార్లమెంట్ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రేవంత్ రెడ్డిని రాజకీయంగా నిలబెట్టడంలో మేడ్చల్ జిల్లా ప్రప్రథమంగా నిలిచిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి సైతం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాకు తనదైన శైలిలో అభివృద్ధి పర్చడంలో ముందుకు తీసుకెళ్లేల చర్యలు గైకొంటున్నట్లు తెలియ వచ్చింది. దీనికి ప్రధాన కారణం మేడ్చల్ జంట నగరాలకు కూతవేటు దూరంలో ఉండడం మేడ్చల్లో కాంగ్రెస్ పార్టీ అండగా మేడ్చల్ వాస్తవ్యులు ఆనాటి నుంచి ఈ నాటి వరకు కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు మద్దతుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో నేడు కండ్లకోయలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ జిల్లాకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మేడ్చల్ ప్రజలు సూర్య దినపత్రిక ద్వారా ముఖంగా విన్నపాలు చేస్తున్నారు. మేడ్చల్ మల్కాజ్ గిరి పేరుతో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు శామీర్ పేట మండలంలోని అంతాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు. అయినప్పటికీ మేడ్చల్ పట్టణంలో జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని తద్వారా మేడ్చల్ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని మేడ్చల్ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**పేరుకే జిల్లా... కలెక్టరేట్ కార్యాలయం మరోచోట :**

పేరుకే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కానీ మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేయాల్సిన జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయ భవనం శామీర్ పేట మండలంలోని అంతాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు. దీంతో మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలో వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యలను మండల స్థాయి అధికారుల నుంచి పరిష్కారం కాకపోవడంతో జిల్లా స్థాయి అధికారులకు చెప్పుకునేందుకు రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా మారిందని పేరుకే జిల్లా అని జిల్లా కార్యాలయం మొత్తం మరో మండలంలో ఉన్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు జిల్లా అధికారుల కార్యాలయాలను మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేయాలని మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు చుట్టుపక్కల మండలాల ప్రజలు కోరుతున్నారు.

**జిల్లా న్యాయస్థానాల కోర్టును**
**మేడ్చల్ లోనే ఏర్పాటు చేసేలా చర్యలు గైకొనాలి :**

జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు%ం% గైకొనాలని మేడ్చల్ మాజీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు సీహెచ్. కృష్ణ గౌడ్ పత్రికా ముఖంగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతోపాటు మేడ్చల్ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల విద్యార్థిని విద్యార్థులు కోరుతున్నారు. గత అనేక సంవత్సరాలుగా విద్యార్థిని, విద్యార్థులు మేడ్చల్ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వల్ల డిగ్రీ కళాశాల ఏర్పాటు కాలేదు. ప్రస్తుతం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించాలని మేడ్చల్ విద్యార్థిని, విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**మురుగునీరు శుద్ధి ప్లాంట్ కోసం నిధులు కేటాయించండి :**

మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో మురుగునీరు శుద్ధి ప్లాంట్ ను ఏర్పాటు చేస్తూ పురపాలక సంఘం పరిధిలో డ్రైనేజ్ వ్యవస్థను, మంచినీటి వ్యవస్థను హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో సర్వే నిర్వహించి తగిన విధంగా పైపులైను ఏర్పాటు చేయాలని దీనికిగాను మేడ్చల్ పురపాలక సంఘానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని పురపాలక సంఘం ప్రజలు కోరుతున్నారు. దీంతోపాటు మేడ్చల్లో నిలిచిపోయిన వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి ఇటు పట్టణ వాసులకు అటు మండల ప్రజలకు, రైతులకు, దుకాణదారులకు సాయం అందగలిగేలా చర్యలు గైకొనాలని కోరుతున్నారు. ముఖ్యంగా మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో తీవ్రమైన మంచినీటి ఎద్దడి ఉన్నందున మంచినీటి సరఫరాను సకాలంలో అందించేలా చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని ప్రజలు కోరుతున్నారు.

**పరిశ్రమల వ్యర్థ జలాలతో అండర్ గ్రౌండ్ వాటర్ కలుషితం :**

మేడ్చల్ లోని పారిశ్రామిక వాడలో ఉన్న పరిశ్రమల నుంచి వెదజల్లుతున్న పరిశ్రమల వ్యర్థ జలాలతో అండర్ గ్రౌండ్ వాటర్ కలుషితమవుతున్నాయని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ లో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ మర్రి చెన్నారెడ్డికి దక్కుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మేడ్చల్ నియోజకవర్గం అప్పటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి%ం% మౌలిక వసతుల సదుపాయాల కోసం తీవ్రమైన కృషి చేశారని మేడ్చల్ ప్రజలు కీర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి మాజీ పార్లమెంట్ సభ్యుడే మేడ్చల్ ముఖ్యమంత్రిగా నేడు మేడ్చల్ కు విచ్చేస్తున్న సందర్భంలో మేడ్చల్ ప్రజలు విన్నపాలను సవినియంగా విన్నవించుకుంటున్నారు. దీనికి సానుకూలంగా ముఖ్యమంత్రి స్పందించి తగు చర్యలు గైకొనాలని మేడ్చల్ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

**మేడ్చల్ పోలీస్ క్వార్టర్స్‌ను ఆధునికరించాలి :**

మేడ్చల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న రక్షకబటులకు సరైన నివాస గృహాలు లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లు, కింది స్థాయి పోలీస్ సిబ్బంది కోసం ఏర్పాటు%అ%చేసిన పోలీస్ క్వార్టర్స్ నిరుపయోగంగా%ం% మారాయి. ఈ పోలీస్ క్వార్టర్స్ లో మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్కు కేటాయించిన భవనాన్ని మేడ్చల్ అసిస్టెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంగా మార్చడం జరిగింది. ఇలా ఉంటే ఈ పోలీస్ క్వార్టర్స్ పలు శిథిలావస్థలో ఉండడంతో పాటు సరైన సౌకర్యాలు లేక పోలీస్ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం మేడ్చల్ పట్టణంలో నివాసం ఉండడాలంటే వేలకు వేలు రూమ్ రెంట్లు చెల్లించి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది కావున వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ప్రజలకు రక్షణగా ఉన్న మేడ్చల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న రక్షక బట్టలకు గతంలో నిర్మించిన స్థలంలోనే ప్రస్తుతం వాటిని కూల్చివేసి నూతన భవన సముదాయాలను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



గతంలో సబ్ ఇన్స్పెక్టర్ కేటాయించిన వెంటనే
భరోసా సెంటర్‌కు కేటాయించిన దృశ్యం





మేడ్చల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి కేటాయించిన నివాస గృహాలు

# రూ.15 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

● పనులు ప్రారంభించిన మాజీ, కాంగ్రెస్ నాయకుడు సర్పంచ్ మేఘనాథ్ గౌడ్

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (మార్చి 08): తాండూరు ఎమ్మెల్యే బి.మనోహర్రెడ్డి సహాయ సహ కారాలతో గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయా లు కల్పిస్తామని సంగెంకలాన్ మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామ ంలో సీసీ రోడ్డు పనుల కోసం ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 15లక్షలు మంజూరు చేసిందని, అట్టి నిధులతో గ్రామంలోని ఎస్సీ, బీసీ, మైనార్టీ కాలనీల్లో సీసీ రోడ్డు నిర్మిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం అట్టి పనులను గ్రామస్తులతో కలిసి సిద్దు ఇంటి ను 0చి పాఠశాల వరకు చేపట్టే సీసీ రోడ్డును ప్రారంభించారు. పనులు చేపట్టిన కాంట్రా క్టర్ సీసీ రోడ్లను నాణ్యత ఉండే విధంగా చేప టాలని లేకపోతే సహించేది లేదన్నా రు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సోమన్న, అమర్నాథ్ గౌడ్, మునీర్, నర్సిములు, బోనప్ప, ఎరుకల రాజు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్

## మహాశివరాత్రి సందర్భంగా "బుగ్గ"లో ప్రత్యేక పూజలు చేసిన ఎస్పీ కోటిరెడ్డి దంపతులు



బుగ్గలో శివునికి అభిషేకం నిర్వహిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి దంపతులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి08):మహా శివరాత్రి పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి శుక్రవారం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి, పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోటిరెడ్డి జిల్లా ప్రజలు,జిల్లా పోలీస్ కుటుంబ సభ్యులు అందరికి మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీరామ కాలనీలో వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు



జల్‌పల్లి, మేజర్‌న్యూస్ (మార్చ్08) : శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి. అందుకే ఈ రోజున భక్తులు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో త్రినేత్రుడుని కొలుస్తారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఉదయం 4:00 గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు.అనంతరం భక్తులకు ఆ మహాదేవుని దర్శన భాగ్యం కలిగించారు.హరి నామ స్మరణతో శంభో శివ శంభో శంకర అంటూ భక్తులు పరవశించిపోయారు. ఉపవాసాలతో భక్తులు ఆలయానికి చేరుకొని దీక్షలు విరమించి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయాన్ని కమిటీ సభ్యులు విద్యుత్ దీపాలతో అలంకరించారు.రాత్రి 8 గంటలకు శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం జరిపించి,రాత్రి 10 గంటల నుండి రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు ఆలయ కమిటీ సభ్యులు.

## ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 08) : ప్రతి ఒక్కరు ఎంచుకున్న లక్ష్యం చేరేందుకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కాకతీయ టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతిరెడ్డి అన్నారు. పాఠశాలలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను కట్‌చేసి పంచి పెట్టారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన విషయాలను శ్రద్ధగా విని మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. అమ్మాయిలను ఎదగినిచ్చి చదవనివ్వాలని, అందుకు అందరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**పద్మావతికాలనీలో..**

పట్టణంలోని పద్మావతికాలనీలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజ ప్రగతి సాధ్యమన్నారు. మహిళలను ప్రోత్సహించి అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు నాగమణి, నాయకురాళ్లు భీమమ్మ, చెట్ల భారతమ్మ, చంద్రకళ, అనిత, శ్రీదేవి, శిరీష, లక్ష్మి, శ్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

### టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సింగపాగ జంగయ్యామాదిగ

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 08) : టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన సింగపాగ జంగయ్యామాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్‌లోని ఫ్యారడైస్ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో సింగపాగ జంగయ్యను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించి ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం 10 డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ముందు పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు, రాష్ట్ర అధ్యక్షులు సిరసనోళ్ళ బాల్‌రాజ్‌మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ్య, రెవెన్యూ సిబ్బంది, మహిళా పోలీసు కానిస్టేబుళ్లను కమిషనర్ టి.ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కే.పవన్‌కుమార్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం, వార్డు జవాన్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కొందుర్గు తహసీల్దార్ కార్యాలయంలో...

# తమాషాలెన్నో

- పహాని ఆర్ఓఆర్‌లకు రూ. 40వేలు డిమాండ్..
- బాల్‌రాజ్ హెమంత్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- సిబ్బంది కానీ హెమంత్‌కు కార్యాలయంలో ఎందుకన్నప్రశ్న






తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రైవేటు వ్యక్తి

కొందుర్గు, మేజర్‌న్యూస్ (మార్చి 8) : రెవెన్యూ విభాగంలో అవినీతికి తావులేకుండా ఉన్నత అధికారులు, పాలకులు ఓవైపు చర్యలు చేపడుతుంటే మరోవైపు లంచగొండి అధికారులు మాత్రం బుద్ధి మార్చుకోవడం లేదు. అవినీతికి పాల్పడుతున్న అధికారులను ఇక్కడి కార్యాలయంలో ఏసిబి అధికారులు పట్టుకున్న కింది స్థాయి సిబ్బంది మాత్రం తమ వంకర బుద్ధిని పోనిచ్చుకోవడంలేదు. చిన్న చిన్న అవసరాలకు కార్యాలయానికి వెళ్ళేవారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని వేలకువేలు డిమాండ్ చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. ఇలాంటి సంఘటన గతంలో పలుమార్లు వెలుగులోకి వచ్చిన అధికారులు నిమ్మకునీరేత్తినట్లు వ్యవహరించడం గమనార్హం. ఏకంగా ఓ ఆర్మి జవాన్ నుంచి రూ. 40వేలు ఆర్ఓఆర్ పహానిల కోసం వసూళ్ళు చేసినట్లు వీడియో ప్రసుతం నట్టింట్లో వైరల్‌గా మారింది. ఇలాంటి ఘటనకు పాల్పడింది ఓ ప్రభుత్వ అధికారి అయితే మరో ప్రైవైట్‌వ్యక్తి కార్యలయంలో దర్జాగా ఇలాంటి పనులు చేసుకుంటూ పబ్బం గడపడుపుతూ వస్తున్నారు.

జిరాక్స్‌లు ఇవ్వడానికి రూ. 40వేలా ?

రంగారెడ్డి జిల్లా తహసీల్దార్ కార్యలయంలో విశ్వనాథ్‌పూర్ గ్రామానికి చెందిన అశోక్‌రెడ్డి( ఆర్మిజవాన్ ) ఆర్ఓఆర్ పాహానీలకోసం దరఖాస్తూ చేసుకున్నారు. దీనితో కార్యాలయం బాద్యతలు నిర్వహిస్తున్న అధికారి బాల్‌రాజ్ తనదైన శైలిలో ప్రైవేటు వ్యక్తి హేమంత్‌తో రూ. 40వేల రూపాయలు ఇస్తేకానీ పహానీలు ఇస్తామని అతనికి చెప్పించారు. దీంతో కొంత డబ్బులు యుపిఐ ద్వారా వేయగా మరి కొంత నగదు వారికి ఇస్తూ వీడియోలు చిత్రికరించారు పూర్తి పేర్లు తీసుకున్న తర్వాత వారి తతంగాన్ని చిత్రికరించిన వీడియోలను సోషల్ మీడియాలో వైరల్‌చేశారు.

ఈ వ్యవహారంతో ఒక్కసారిగా వారు కంగు తిన్నారు. సర్వేనెంబర్లు ఉన్నాయి అంటూ డబ్బులు ఇస్తేగాని పేపర్లు ఇవ్వమంటు ఇదివరకే కొందరిని ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలు సైతం ఇక్కడ ఉన్నాయి కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాన్ని కార్యాలయం సిబ్బంది సైతం పట్టించుకోకుండా వ్యవహరించడంపై ఉన్నతాధికారుల పర్యావేక్షణ ఎంతైన అవసరం ఉంది.

# హర హర మహాదేవ..శంభోశంకర

- ఆలయాల్లో కన్నుల పండువగా మహాశివరాత్రి ఉత్సవాలు
- భక్తులతో కిక్కిరిసిన శైవక్షేత్రాలు
- రామేశ్వరంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 08): అత్యంత పవిత్రమైన శివరాత్రి పర్వదిన వేడుకల సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. షాద్‌నగర్ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో భక్తులు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, కన్యకాపరమేశ్వరి దేవాలయం, శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం, శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరం, చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాలయాలతో పాటు పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహా శివరాత్రి పర్వదినం రోజు పరమేశ్వరుడు లోక కల్యాణార్థం అర్ధరాత్రి సమయంలో లింగాకారంలో ఆవిర్భవించాడని పురణాలు చెబుతున్నాయి. దీనినే లింగోద్భవకాలం అంటారు. పరమేశ్వరుడికి పంచామృతంతో అభిషేకం ఎంతో ఇష్టమైనందున మహా శివరాత్రి రోజు అభిషేకం చేసేందుకు భక్తులు ఎక్కువగా ఆసక్తి చూపుతారు. భక్తులు భక్తి శ్రద్దలతో, నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేపట్టి శివుడికి ప్రత్యేక పూజలు చేస్తారు.

రామేశ్వరంలో...

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రామేశ్వరం ఆలయానికి భక్తులు పోటెత్తారు. రామేశ్వరం గ్రామంలో ఎంతో ప్రసిద్ధి చెందిన ఉత్తర రామలింగేశ్వర స్వామి దేవాలయం శివ నామస్మరణతో మార్మోగింది. స్వయంగా శ్రీ రాముడు శివ లింగాన్ని ప్రతిష్టించిన రామేశ్వరం దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూ లైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. నియోజకవర్గంతో పాటు ఇతర ప్రాంతాలను భక్తులు అధిక సంఖ్యలో రామేశ్వరానికి చేరుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా భక్తులు భక్తి శ్రద్దలతో కొలుస్తారు. స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, పాలు, పండ్లు, ఫలహారాలు స్వామివారికి సమర్పించారు. అదేవిధంగా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయలంలో శివుడిని పలువురు ప్రముఖులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ నాయకురాలు డికె అరుణ, టియుడబ్ల్యుజె(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి గుడుపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి దంపతులు, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ దంపతులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, పాలమూరు పార్లమెంటరీ నాయకులు శాంతి కుమార్, కార్మిక సంక్షేమ సంఘం నేత పినపాక ప్రభాకర్ తో పాటు పలువురు ప్రముఖులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. శివ రాత్రి సందర్భంగా భక్తులు ఎంతో నియమ నిష్టలతో, ఉపవాస దీక్షలతో ఆ పరమశివుడికి ప్రత్యేక పూజలు చేసి తమతమ మొక్కులను చెల్లించుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని అన్నారు. ఆర్టీసీ అధికారులు రామేశ్వరంకు ప్రత్యేక బస్సులను నడిపారు. రామేశ్వరం ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా షాద్‌నగర్ పట్టణ సీఐ ప్రతాప్ లింగం నేతృత్వంలో పోలీసులు ఎప్పటిక ప్పుడు పర్యవేక్షిస్తూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మహిళల - స్వయం సిద్ద కింద రూ 5లక్షల రుణాలు

### ఎస్బీఐ ఏడీబీ బ్యాంకు మేనేజర్ సునీల్ కుమార్

తాండూరు రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 08)ః మహిళ ఉపాధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) ఏడీబీ తాండూరు శాఖ మేనేజర్ సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం తాండూరులోని శాఖా బ్యాంకులో మహిళ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేనేజర్ సునీల్ కుమార్ మహిళ సంఘాల సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళ స్వయం ఉపాధికి తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. బ్యాంకు ద్వారా మహిళ సంఘాలకు రూ. 20 లక్షల వరకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రుణాలను సక్రమంగా చెల్లించిన సంఘాలకు స్వయం సిద్ద కింద సంఘంలోని ఒకరికి రూ. 5 లక్షల రుణం కూడా అందిస్తుండడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాలను మహిళలు


చెక్కును అందజేస్తున్న దృశ్యం

సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, జడ్పీటీసీ నాగిరెడ్డి


నివాళ్లర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 08)ః దోమ గ్రామనికి చెందిన వార్ల రాములు, రమేష్ మాతృమూర్తి వార్ల లక్ష్మమ్మ(90) అనారోగ్యంతో మరణించారు. ఆమె పార్థివ దేహానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కే.రాజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్, నాయకులు నరేందర్ రెడ్డి,రాంరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఊటుపల్లిలో ఘనంగా స్వామి వారి పల్లకి సేవ



దోమ, మేజర్ న్యూస్ (మార్చి 08)ః వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని ఊటు పల్లి గ్రామంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివ భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామంలో స్వామి వారి విగ్రహాలను ఊరేగింపు చేస్తూ స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ సర్పంచ్ నర్సింలు, గ్రామస్తులు జంగయ్య,గోపాల్,నాగార్జున,రాజేష్ రెడ్డి,రాజు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణలతో మారుమోగిన కోట్‌పల్లి


బుగ్గపూర్ లో శివాలయం వద్ద శివరాత్రిని పురస్కరించని భజన చేస్తున్న భక్తులు.

కోటపల్లి,మేజర్‌న్యూస్(మార్చి 08): తెలుగు ప్రజలు ఎంతో పవిత్రంగా కొలిచే మహాశివరాత్రి సందర్భాన్ని పురస్కరించుకొని ఉదయం నుండి ఉపవాస దీక్షలు ఉన్న భక్తులు సాయంత్రం ఐదు గంటల మొదలుకొని మండలంలోని బుగ్గాపూర్, ఇందో ల్ తదితర గ్రామాల లో కొలువుతీరిన శివ లింగాల వద్దకు వెళ్లి భక్తులు పూజలు నిర్వహిస్తూ ఉపవాస దీక్షలను పూర్తి చేశారు. బుగ్గాపూర్‌లో వెలసిన శివాలయం వద్ద శివరాత్రి ని పురస్కరించు కొని భజ న మండలి 24 గంటలపా టు శివనామ స్మరణలతో కోడిన కీర్తనలు ఆలపించ డం వచ్చిన భక్తులను మం త్రముగ్ధులను చేశాయి.


ఉపవాస దీక్షలు వదులుతున్న భక్తులు.

## పకడ్బందీగా సీఎం పర్యటన ఏర్పాట్లు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 08)ః రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడ్చల్ సెగ్మెంట్లో నేడు కండ్ల కోయలో స్వయం సహాయక మహిళా సంఘాలతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాట్లను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, విజయేందర్ రెడ్డి ల తో కలసి శుక్రవారం రోజున జరుగుతున్న పనుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. సంబంధిత అధికారుల కు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని,ఆ గురించి పలు సూచనలు చేశారు.



## మహిళలను ఎంతో తోడ్పడుతున్న రోహిత్ అన్న మహిళా చేయుత

- బీఆర్ఎస్ తాండూరు నియోజకవర్గ మహిళా కన్వీనర్ శకుంతల దేశ్‌పాండే



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (మార్చి 08)ః
రోహిత్ అన్న మహిళా చేయూతలో శిక్షణ పొందిన మహిళలకు చేయూతనందించడం జరుగుతుందని బీఆర్ఎస్ తాండూరు నియోజకవర్గ మహిళా కన్వీనర్ శకుంతల దేశ్పాండే పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలోని ఆమె నివాసంలో కరన్‌కోట్ ఎస్ఐ విమల, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు పటేల్ నరేందర్రెడ్డి(సాయిరెడ్డి)తో అపర్ణ ఫుడ్స్ ఆధ్వర్యంలో రాగిపిండి ప్యాకెట్ల విక్రయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ... రోహిత్ అన్న మహిళా చేయూతలో శిక్షణ ఆధ్వర్యంలో కట్టు, మగ్గం, అల్లికలపై శిక్షణ పొందిన మహిళకు ఇకపై అపర్ణఫుడ్స్ రాగిజావతోపాటు చిరుధాన్యాలతో తయారు చేసిన అప్పడాలు, పొడులు, ఇతర వస్తువులను తయారు చేసి విక్రయాలు చేసుకునేలా చేయూతనందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుళ్లు శకుంతల, అనిత, పర్వీన్ మహిళలు సద్గుణ, ఉమశ్రీ, మహేశ్వరి, కమలమ్మ, మణెమ్మ, సావిత్ర, సుజాత, అ నురాధ, పుష్పవతి, ప్రశాంత్ దేశ్పాండే తదితరులున్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్ఐ విమలతోపాటు మ హిళా కానిస్టేబుళ్లు, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు సాయిరెడ్డిని సన్మానించారు.

# భూకైలాస్‌లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 08)ః అంతారం తాండ గ్రామపంచాయతీలో వెలిసిన భూకైలాస్ దేవస్థానం నిర్మించిన సి పార్వతి పరమేశుల బ్రహ్మ ఉత్సవాలలో భాగంగా శివరాత్రి పురస్కరించుకొని భూకైలాస్ దశ జ్యోతిర్లింగ జాతర ఉత్సవాలలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తాండూర్ శాసన సభ్యులు బియ్యాని మనోహర్ రెడ్డి భూకైలాస్ వ్యవస్థాపకులు వాసుపవర్ నాయక్, శంకర్ పవర్ నాయకులు వారికి స్వయంగా ఆహ్వానించి ప్రత్యేక దర్శనం చేయించి వారికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ రవీందర్ గౌడ్, మాజీ డిసిసిబి చైర్మన్ పి లక్ష్మారెడ్డి, తాండూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ స్వప్న పర్మల్ గుప్తా, గోశాల అధ్యక్షులు సాయిపూర్ బాల్రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, నేతలు బంటు మల్లప్ప, భాస్కర్ రెడ్డి, యాలల పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, పలురు నేతలు ప్రజాప్రతినిధులు మా శివుని దర్శించుకున్నారు.

## ఘనంగా మహా శివరాత్రి పర్వదినం

- పూజలో పాల్గొన్న మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి దంపతులు

దోమ, మేజర్ న్యూస్ (మార్చి 08)ః కటోర ఉపవాస దీక్ష ఏకాగ్రత అత్యంత నిష్ట కు ప్రతి రూపం అయిన మహా శివరాత్రి పర్వదినాన్ని దోమ మండల కేంద్రముతో పాటు మండలము లోని పలు గ్రామాల ప్రజలు ఉప వాస దీక్షలతో తమ మొక్కులను ఘనంగా తీర్చు కున్నారు. దోమ మండల కేంద్రంలోని శివాలయంలో దోమ మండల సర్పంచుల సంగం మాజీ అద్యక్షులు కె. రాజిరెడ్డి దంపతులు ఉప వాస దీక్షలతో శివనామ స్మరణతో శివాలయంలో పూజ లు



చేశారు. ఈ సందర్భంగా సృష్టి మనుగడకు శివుని ఆజ్ఞ ఎంతో ఉంది అన్నారు.శివరాత్రి పర్వదినం ను పురస్కరించుకొని దోమ మండల కేంద్రంలో ని శివాలయాలను అలంకరించారు.

## మహిళల స్వావలంబనపై ద్రుష్టి పెట్టాలి

- మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 08)ః ప్రభుత్వాలు మహిళ స్వావలంబన పై ద్రుష్టి పెట్టి అర్థిక అసమానతల నుంచి గట్టెక్కించే ప్రయత్నం చేస్తేనే మహిళా సాధికారిత వైపు పయనించినట్లు అవుతోంది అని దోమ మండల సర్పంచుల సంఘం మాజీ అద్యక్షులు కె రాజిరెడ్డి అభిప్రాయ పడ్డారు. శుక్రవారం మహిళ దినోత్సవము సందర్భముగా ఆయన సోదర మహిళా మనులందరికి పత్రిక ప్రకటన ద్వారా మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపారు. ఐక్యరాజ్య సమితి గణాంకాల ప్రకారం పదహారు శాతం మహిళలు ఇంకా హింసను ఎదుర్కొంటున్నారు. అంటే చదువు లేకనో సమిష్టి కృసిలేక జీవన పరిస్తితిపై అవగాహన లేక పోవడమే కారణం ఐయి ఉండొచ్చు అని అన్నారు. మహిళల వెనకబాటు తనాన్ని రూపు మాపి లింగ సమానత్వపు దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉంది చట్ట సభల్లో మూడింట ఒకవంతు మహిళలకు అవకాశము కల్పించి శాసన నిర్మాణ విధాన రూప కల్పనలో భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరాన్ని కూడా గర్తు చేశారు.

# కుత్బుల్లాపూర్‌లో శివ నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

జీడిమెట్ల మేజర్ న్యూస్ : మహాశివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో శైవక్షేత్రాలు మార్మోగాయి. కాగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలు శివాలయాలలో నిర్వహించిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పాల్గొని ఆ నీలకంఠుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నిరాకారుడు, నీలకంఠుడు అయిన ఆ పరమేశ్వరుని కొలవడం ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా కోరిన కోరికలు నెరవేరుతాయన్నారు.

**అంగడిపేటలో...** 132 జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని శివాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో 132 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, జైపాల్ గౌడ్, అనిల్ గౌడ్, వినీత్, దీక్షితులు పంతులు, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**మాణిక్య నగర్ లో...** 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లోని కాశీ విశ్వేశ్వరాలయంలో నిర్వహించిన శివరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ తో కలిసి స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో 131 డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు కిషోర్ చారి, మహేష్, ఖలీల్, రమేష్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరామ్ నగర్ – ఏ కాలనీలో....** 125 గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ శివ మార్కండేయ స్వామి దేవస్థానం నందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి పూజా కార్యక్రమాల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పాల్గొని శివ మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానందని ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ పూజా కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, ఆలయ ధర్మకర్త రాజశేఖర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, సింగార మల్లేష్, మహేష్, సుజాత, లక్ష్మణ్ గౌడ్, సతీష్ గౌడ్, సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సుభాష్ నగర్ డివిజనల్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**సూరారం కాలనీ ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలో...** 130– సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీలోని ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కుమ్మరి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు యూసుఫ్, గుబ్బల లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, పందిరి యాదగిరి, రాజ్ కుమార్, ప్రభాకర్, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**సూరారం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో..** 130 సుభాష్ నగర్ డివిజన్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పాల్గొని నిరాకారుడు, నీలకంఠుడు అయిన ఆ దేవదేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముద్దాపురం మధన్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, గుబ్బల లక్ష్మీనారాయణ, మహేష్ గౌడ్, కూన రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**సుభాష్ నగర్ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో...** 130 సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్ నందుగల కాశీ విశ్వేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద పాల్గొని ఆ గంగాధరుడైన మహాశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బిజిలి సాంబయ్య, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఎం.ఎస్.వాసు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడప శేషు, అనోక్, బిజిలి గోపి, బిజిలీ యువరాజ్, నదీమ్ రాయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ, పురుషుల సమానత్వమే మహిళలకు రక్షణ : ఎస్సై ఎండీ ఇద్రిస్ ఆలీ

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః స్త్రీ, పురుషుల సమానత్వమే మహిళలకు రక్షణ అని జవహర్‌నగర్ అడ్మిన్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఎండీ ఇద్రిస్ ఆలీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీముక్తేశ్వర చారిటబుల్ ట్రస్టు ఫౌండర్, అధ్యక్షులు ముత్తు గీతాంజలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందికి మెమోంటోలను అందజేసి శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు ఆత్మవిశ్వాసం, దృడసంకల్పంతో ముందుకు సాగాలని, తమ ఆలోచనా విధానంలో మార్పు తెచ్చుకుని మహిళా శక్తిని చాటాలన్నారు. సమానత్వం పాటించినప్పుడే మహిళలకు రక్షణతో పాటు గౌరవం ప్రేమాభిమానాలు పెరుగుతాయని, సమాజం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. శ్రీముక్తేశ్వర చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్న నిర్వహకులను అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై అనిల్‌కుమార్ యాదవ్, ట్రస్ట్ సభ్యులు జె మాధవి, సుజాత, సాయి తేజ, అనిత, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్భంగా హరి ఓం గురుజీ ప్రత్యేక పూజలు

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మహాశివరాత్రి పురస్కరిం చుకొని మొక్కపాటి చంద్రశేఖర రావు (హరి ఓం గురుజీ) ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా వేలాదిమంది భక్తులు తరలి వచ్చి మహాశివుని కృాఎపకు పాత్రులు కావడం అభినందనీయమన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని ఈ కలియుగంలో ఆ పరమశివుని ఆజ్ఞతో సమాజం మరింత ఆదర్శ భరితంగా ఉండాలని పరమశివుని ప్రార్థించినట్లు హరిహోం గురూజీ తెలిపారు. నీతి నిజాయితీ ధర్మానికి ప్రతికగా ఉంటూ ఆ పరమశివుని జపిస్తే సమస్యలన్నీ పటాపంచలే సమాజం మరింత సుభిక్షంగా ఉంటుందని స్పష్టం చేశారు.

### చిలకలగూడ బాలాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు నాగులూరి సాయిబాబా

సీతాఫలమండి, మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చిలకలగూడాలోని పలు శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. చిలకలగూడా సాయిబాబా సమేత బాలాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ఫౌండర్ ట్రస్టీ నాలుగూరి సాయిబాబా నేతృత్వంలో లింగోద్భవం, శివపార్వతుల కళ్యాణంతో పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతల కాంపౌండ్ శివశంకరమందిరం, దూద్‌బావి కాశీవిశ్వేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మహిళలు మార్గదర్శులుగా రాణించాలి : వరలక్ష్మి నరాల

ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇన్స్టిట్యూట్ అఫ్ కంపెనీ సెక్రెటరీస్ అఫ్ ఇండియ () హైదరాబాద్ చాప్టర్ సభను నిర్వహించింది డాక్టర్ వరలక్ష్మి ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా పాల్గొని మార్గదర్శి మహిళా సాధికారత మీద ప్రసంగించడం జరిగింది. ఈ వేడుకల్లో తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజ్జులత, హైదరాబాద్ చాప్టర్ ఛైర్మెన్ శ్రీ లక్ష్మినారాయణ గుప్త మెంబెర్స్ వెంకట రమణ, మహాదేవ్, లలితా దేవి, శిల్పాబింగ్ తో సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.మహిళలు విద్యా, ఆర్థిక, వ్యాపార, నైపుణ్యాభివృాఎద్ధి, వ్యవసాయం వంటి అనేక రంగాలలో అత్యద్భుతంగా రాణిస్తూ దేశప్రగతి ఆర్థికాభివృాఎద్ధిలో భాగస్వాములుగా నిలుస్తున్నారు అని వరలక్ష్మి అన్నారు మహిళల అభివృాఎద్ధికై కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను వివరిస్తూ, బ్యాంకులు మహిళల అభివృాఎద్ధికోసం ప్రత్యేకంగా రూపొందించిన వివిధ ఫైనాన్స్ స్కీమ్స్ ను ఉపయోగించుకొని వివిధ రంగాలలో ఎలా రాణించాలలో వర లక్ష్మి తెలియజేయడం జరిగింది. వివిధ రంగాల్లో రాణించిన మహిళల సక్సెస్ స్టోరీస్ ను వివరించడం జరిగింది. విజయానికి దగ్గరి దారి అంటూ ఏమి ఉండదు. ప్రతి క్షణం కష్టపడటం ఒక్కటే మార్గం. మహిళలు తలచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ ఉండదు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా, తమకు అభిరుచి ఉన్న రంగాల్లో అడుగేయాలి. అన్ని రంగాల్లో మహిళలు మార్గదర్శులుగా రాణించాలి అని ఆమె అన్నారు.. ఇన్స్టిట్యూట్ అఫ్ కంపెనీ సెక్రెటరీస్ అఫ్ ఇండియా మెంబెర్ అయిన వరలక్ష్మి నీ ఇటీవలే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఫుడ్ కార్పరేషన్ అఫ్ ఇండియా కు కన్సల్టేటివ్ కమిటీ కి సభ్యురాలుగా నియమించింది, అందుకుగాను ఇంస్టిట్యూట్ సభ్యులు ఆమె ను అభినందించి సన్మానించారు

## మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవాలయంలో మహా శివరాత్రి పూజలు

అల్వాల్ మేజర్ న్యూస్ అల్వాల్ :
కానాజీగూడ లోని మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవాలయంలో మహాశి వరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగా యి. మహాన్యాసపూర్వక ఏకాదశ రుదభ్రిషేకం, రుద్ర హోమం, మహా పూర్ణాహుతి, శివార్చన, మహా నీరాజనాలు జరిగాయి. మహాశివరాత్రి రోజున మహాస్పటిక శివ లింగానికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్ర భిషేకం, రుద్ర హోమం, బిల్వార్చనలు భక్తితో నిర్వహించడం వలన సదాశివుడు ప్రసన్నుడై భక్తుల సర్వాభీష్టాలు నెరవేర్చునని పురాణా లలో చెప్పబడిందని, శివా భిషేకం చేసిన వారికి గ్రహదోషాలు, ఇతి బాధ లు తొలగి అష్టైశ్వర్య ప్రాప్తి,విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, శత్రూ ఎజయం, కార్యసాఫ ల్యం,సర్వరోగ నివారణ వంటి సకల శుభాలన పొందుతారని, రుద్ర హోమంలో పాల్గొనుట వలన శివానుగ్రహం పొంది అపమృాఎత్యు భయాలు తొలిగి, అనా రోగ్య సమస్యల నుండి విము క్తిని పొంది దీర్ఘా యువుని పొందుతారని ఆలయ కమిటి పురోహి తుడు తెలిపారు.

## శివాలయాలకు బారులు తీరిన భక్తులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి08): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని శివాలయాలు భక్తులతో కిటికిటలాడాయి. జిల్లాలోప్రముఖ బుగ్గ రామలింగేశ్వర ఆలయం, భూకైలాస్, ఏకాంబేశ్వరాలయం, దామగుండం, పాంబండ తదితర శివాలయాలు ఉన్నాయి. పండుగను పురస్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉండి మహా శివుడిని దర్శించుకుంటారు. అనంతరం పండ్లతో ఉపవాస దీక్షను విరమిస్తారు. జిల్లా కేంద్రంలోని బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి దంపతులు, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల తదితరులు దర్శించుకున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 08)ః ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించినట్లు మోమిన్ పెట్ సిఐ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో మర్పల్లి, నవాబ్‌పేట్, మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళ పోలీస్ ఉద్యోగస్తులకు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఐ ఆంజనేయులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో భాగంగా శక్తి సామర్థ్యం మేరకు పోలీస్ డిపార్ట్మెంట్లో ప్రజలకు సేవలు అందించాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న తమ దృష్టికి తేవాలన్నారు. సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోమిన్ పెట్ మర్పల్లి నవాబుపేట్ ఎస్ఐ అరవిం,ద్ భరత్ భూషణ్, శ్రీధర్ రెడ్డి మహిళా కానిస్టేబుల్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం



యాలాల్, మేజర్‌న్యూస్ (మార్చి 08)ః మండల పరిధిలో పలు శివాలయాలు శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలుశివ నామస్మరణతో మార్మోగిన జుంటుపల్లి శ్రీసీతా రామచంద్ర స్వామి శ్రీ రామ లింగేశ్వరస్వామి దగ్గర రెండు కోనేరు మధ్యలో వెలసిన బ్రహ్మసూత్రం కలియున్న క్షేత్రనికి.. వేలాదిగా తరలి వచ్చిన భక్తులు దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో పుర వీధులన్నీ కిటకిటలాడాయి జుంటుపల్లి మహాక్షేత్రం శివనామస్మరణతో మార్మోగింది హర హర మహాదేవ.. శంభో శంకర'.. 'ఓం నమఃశివాయ' అంటూ శివనామస్మరణ తో ఆలయలు మారుమోగాయి శుక్రవారం శివపార్వతుల కల్యాణం కన్నులపం డువగా జరిగింది..భక్తులు వేల సంఖ్యలోతిలకించారు. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వహించారు దేవదాయ శాఖ మేనేజర్ బాలరాజు వరదరాజ్ జోషి, రాజు స్వామి ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు ఆలయ చైర్మన్ జె హన్మంత్ రావు ,పార్థసారథి రావు, యాలాల బీసీ సంఘం అధ్యక్షులు లక్ష్మణచారి, మాజీ సర్పంచ్లు వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, లక్ష్మప్ప, గోరెపల్లి శ్రీనివాస్, వివిధ భక్తులు ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## అనురాగ్ యూనివర్సిటీ సీఈవో నీలిమ సూర్యదేవర



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 08):మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అనురాగ్ యూనివర్సిటీ సీఈవో నీలిమ సూర్యదేవర అన్నారు.మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇన్‌స్పైరింగ్ ఎక్సలెన్స్ అనురాగ్ యూనివర్శిటీ సీఈవో నీలిమా సూర్యదేవరతో ఫైర్‌సైడ్ చాట్ అనురాగ్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ "ఇన్‌స్పైరింగ్ ఎక్సలెన్స్" పేరుతో ఒక జ్ఞానోదయమైన సెషన్‌ను నిర్వహించింది, ఇందులో అనురాగ్ యూనివర్సిటీ యొక్క అత్యంత నిష్ణాతులైన సీఈవో నీలిమా సూర్యదేవరతో ఫైర్‌సైడ్ చాట్ జరిగింది. ఎస్ ఓ ఎం విభాగాధిపతి, ప్రొఫెసర్ డాక్టర్ విష్ణు వందన వేమూరి చాట్‌ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎస్ ఓ ఎం విద్యార్థులకు వారి సీఈవో నుండి వినడానికి ఒక అవకాశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నీలిమ తన తెలుగు మరియు ఇంగ్లీషు కలయికతో అతిథేయతో మాట్లాడటానికి అలాగే విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ విద్యార్థులను మంత్రముగ్ధులను చేసింది. ఫైర్‌సైడ్ చాట్ యొక్క అనధికారిక సందర్భంలో ఎస్ ఓ ఎం విద్యార్థులకు సీఈవో వ్యక్తిగత జీవితం, ఆమె నాయకత్వ శైలి, వ్యక్తిగత అభివృద్ధి, అలాగే జీవితంలోని వివిధ కోణాల్లో విజయం సాధించడం ఎలా అనే వారి ప్రశ్నలకు సమాధానాలు పొందడం గురించి అంతర్దృష్టులు అందించబడ్డాయి. చాట్ సందర్భంగా నీలిమ మాట్లాడుతూ తన పెంపకంపై లోతైన వ్యక్తిగత అంతర్దృష్టులను పంచుకున్నారు, ఆమె కెరీర్ పథాన్ని రూపొందించడంలో ఆమె కుటుంబం యొక్క మద్దతు కీలక పాత్రను నొక్కి చెప్పారు. ఆమె తన ప్రయాణంలో ఎదుర్కొన్న సవాళ్లను, వాటిని అధిగమించడానికి ఆమె అనుసరించిన వ్యూహాలను చర్చించారు, స్థితిస్థాపకత, అనుకూలత ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. ప్రొఫెషనల్‌గా, భార్యగా, తల్లిగా, కమ్యూనిటీ మెంబర్‌గా తాను బహుళ పాత్రలను ఎలా బ్యాలెన్స్ చేస్తున్నానో ఆమె ప్రేక్షకులతో పంచుకుంది. ఆమె అనుభవాలు హాజరైన వారితో ప్రతిధ్వనించాయి, పోటీ ప్రాధాన్యతలను సమర్థవంతంగా నిర్వహించడంలో ఆచరణాత్మక సలహాలను అందిస్తాయి.సూర్యదేవర నాయకత్వ పాత్రలలో లింగ వైవిధ్యం కోసం ఉద్రేకంతో వాదించారు, సంస్థాగత విజయాన్ని నడిపించడంలో కలుపుగోలుతనం విభిన్న దృక్కోణాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆమె న్యాయవాదం హాజరైనవారిలో అర్థవంతమైన చర్చలకు దారితీసింది. తన విద్యార్థి అనుభవాలను ప్రతిబింబిస్తూ, సూర్యదేవర కఠినమైన విద్యావేత్తలు, అనుభవపూర్వక అభ్యాస అవకాశాలు మరియు సహాయక విద్యాసంబంధ సమాజాన్ని కలిగి ఉన్న సంపూర్ణ విద్యా అనుభవం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆరోగ్యకరమైన పని–జీవిత సమతుల్యతను కాపాడుకోవడం, విధులకు ప్రాధాన్యత ఇవ్వడం, సరిహద్దులను ఏర్పరచుకోవడం మరియు స్వీయ–సంరక్షణ సాధన యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. విద్యాపరంగా మరియు వృత్తిపరంగా రాణించడానికి ప్రయత్నిస్తున్న విద్యార్థులతో ఆమె అంతర్దృష్టులు ప్రతిధ్వనించాయి. సూర్యదేవర వినూత్న విద్యా కార్యక్రమాలు మరియు సమర్థవంతమైన నాయకత్వం ద్వారా అర్థవంతమైన ప్రభావాన్ని చూపడం ద్వారా పొందిన అంతర్గత ఆనందాన్ని హైలైట్ చేశారు. ఉద్దేశ్యంతో నడిచే నాయకత్వంపై ఆమె నొక్కి చెప్పడం, హాజరైన వారి విలువలు మరియు




అభిరుచులకు అనుగుణంగా ప్రయత్నాలను కొనసాగించడానికి ప్రేరేపించింది. గాత్ర న్యాయవాదిగా తన ఖ్యాతిని ప్రస్తావిస్తూ, సూర్యదేవర బహిరంగ సంభాషణను పెంపొందించడం మరియు విద్యా మరియు వృత్తిపరమైన రంగాలలో విభిన్న దృక్కోణాలను స్వీకరించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. నిర్మాణాత్మక చర్చకు ఆమె నిబద్ధత సమ్మిళిత వాతావరణాన్ని పెంపొందించుకోవాలని కోరుకునే హాజరైన వారితో ప్రతిధ్వనించింది. నిరంతర అభ్యాసం, సమగ్రత, తాదాత్మ్యం, స్థితిస్థాపకత మరియు అచంచలమైన అంకితభావంతో సహా వ్యక్తిగత మరియు వృత్తిపరమైన విజయానికి అవసరమైన లక్షణాలను సూర్యదేవర వివరించారు. ఆమె అంతర్దృష్టులు హాజరైన వారికి వ్యక్తిగత మరియు వృత్తిపరమైన వృద్ధికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను అందించాయి. సమర్థవంతమైన కమ్యూనికేషన్, టైమ్ మేనేజ్‌మెంట్, నెట్‌వర్కింగ్, నాయకత్వం మరియు అకాడెమిక్ డిగ్రీలను పూర్తి చేయడానికి మరియు ఉపాధిని మెరుగుపరచడానికి నిరంతర అభ్యాసానికి జీవితకాల నిబద్ధత వంటి ముఖ్యమైన నైపుణ్యాలను పొందడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కిచెప్పారు. సూర్యదేవర హాజరైన వారితో విద్య మరియు ఆర్థిక వనరుల మధ్య సూక్ష్మ సంబంధాలపై ఆలోచనాత్మక చర్చలో పాల్గొని, భౌతిక సంపద కంటే సంపూర్ణ వ్యక్తిగత మరియు వృత్తిపరమైన అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చేలా విద్యార్థులను ప్రోత్సహించారు.ఆచరణాత్మక సలహాలను అందిస్తూ, ఆమె మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వడం, మద్దతు కోరడం, సరిహద్దులను ఏర్పరచుకోవడం మరియు సంపూర్ణతను అభ్యసించడం కోసం వ్యూహాలను పంచుకుంది. విద్యారంగం మరియు వృత్తిపరమైన జీవితం యొక్క డిమాండ్లను నావిగేట్ చేసే విద్యార్థులతో ఆమె అంతర్దృష్టులు ప్రతిధ్వనించాయి.

సూర్యదేవర విద్యార్థులకు ఆర్థిక నిర్వహణపై ఆచరణాత్మక చిట్కాలను అందించారు, వీటిలో బడ్జెట్, పొదుపు, పార్ట్‌టైమ్ ఉపాధి లేదా ఇంటర్న్‌షిప్‌లను కోరుకోవడం మరియు స్కాలర్‌షిప్ అవకాశాలను అన్వేషించడం వంటివి ఉన్నాయి. ఆమె మార్గదర్శకత్వం విద్యార్థులకు ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి మరియు వారి భవిష్యత్తు కోసం ప్రణాళిక వేయడానికి శక్తినిచ్చింది. లింగ–నిర్దిష్ట అవసరాలను సున్నితంగా పరిష్కరించడం యొక్క ప్రాముఖ్యతను ఆమె హైలైట్ చేసింది, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి మరియు విద్యా మరియు వృత్తిపరమైన సెట్టింగ్‌లలో మహిళలకు సాధికారత కల్పించడానికి లక్ష్య జోక్యాల కోసం వాదించింది. ఆమె న్యాయవాదం హాజరైన వారిని వారి సంబంధిత రంగాలలో ఛాంపియన్ కలుపుకొని మరియు వైవిధ్యానికి ప్రేరేపించింది. నీలిమ సూర్యదేవరతో ఫైర్‌సైడ్ చాట్ ఎస్ ఓ ఎం విద్యార్థులలో అర్థవంతమైన సంభాషణ మరియు వ్యక్తిగత ప్రతిబింబం కోసం ఉత్ప్రేరకంగా పనిచేసింది. సూర్యదేవర యొక్క అంతర్దృష్టులు మరియు అనుభవాలు హాజరైన వారికి నాయకత్వ అభివృద్ధి, వ్యక్తిగత ఎదుగుదల మరియు ఆధునిక శ్రామిక శక్తి యొక్క సంక్లిష్టతలను నావిగేట్ చేయడం కోసం కార్యాచరణ వ్యూహాలను అందించాయి.

## ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు



గాడిబావి శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ కుటుంబ సభ్యులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 8): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొడంగల్ పట్టణంలోని మహాదేవ, గాడిబావి శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు శివలింగానికి అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. గాడిబావి శివాలయంలో కొడంగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్ పర్సన్ వాణిశ్రీ యాదవ్, మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడి కోసం ప్రత్యేక ప్రార్థనలు



తిరుపతిరెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 8): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి త్వరగా కోలుకోవాలని మైనారిటీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలోని జామే మస్జీద్ దగ్గర గల నిజాముద్దీన్ షహీద్ రహమతుల్లా అలైహి దర్గాలో సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి త్వరగా కోలుకోవాలని జామే మస్జీద్ ఇమామ్ మౌలానా హాఫీజ్ అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎస్‌ఎం.గౌసన్, ఆసిఫ్‌ఖాన్, సయ్యద్ హమీద్, మక్సూద్‌బిన్ అలీ, హాజీ, జహీర్, సలీం, కరీం, మన్సూర్, మోహిఆదిల్, అజీమ్‌షరీఫ్, ఎండీ.బాబుఖురేషి పాల్గొన్నారు.

# బైక్‌ను ఢీకొట్టిన లారీ

● ప్రమాదంలో వ్యక్తి మృతి



పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (మార్చి 08)ః పరిగి మండల పరిధిలోని సైదుపల్లి గేట్ సమీపంలో షాద్నగర్ వెల్లేరోడ్ మార్గంలో ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ద్విచక్ర వాహన దరుడికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే..

పరిగి మండలం సయ్యద్పల్లి గ్రామానికి చెందిన పొట్టి గారి సత్తయ్య తండ్రి హన్మయ్య (36) సంవత్సరాలు వృత్తి కూలి పని నిమిత్తం ఉదయం 8:30 నిమిషములకు తన యొక్క మోటారు సైకిల్ ఏపీ 29 ఏఆర్ 9191 నెంబర్ గల మోటారు సైకిల్ పై పని నిమిత్తం చిట్యాలకు వెళుతుండగా మార్గమధ్యంలో అభిరామ్ స్టీల్ కంపెనీ దాటిన తర్వాత రోడ్డుపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ప్రమాదానికి గురైన లారీ నంబర్ టీఎస్ జీరో 07 యు ఎఫ్ 1003 స్టీల్ లోడుతో వెళుతున్న డ్రైవర్ తన వాహ నాన్ని అతివేగంగా రాంగ్ రూట్లో వచ్చి మోటార్ సైకిల్ పైన ఉన్న వ్యక్తిని ఢీకొట్టడం జరిగింది దీనితో ప్రమాదానికి గురైన వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. దీనిపై పోలీసులు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని బాధితుడి కుటుంబానికి తెలిపారు.

# మహిళా కానిస్టేబుల్‌లను సన్మానించిన సీఐ నాగరాజు



మహిళా కానిస్టేబుల్‌లను సన్మానిస్తున్న దృశ్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 08)ః అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ కానిస్టేబుల్‌లను సన్మానించడం జరిగిందని వికారాబాద్ సీఐ నాగరాజు తెలిపారు. శుక్రవారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీస్ కానిస్టేబుల్‌లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# స్వీట్ హౌస్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి






స్వీట్ హౌస్‌ను ప్రారంభించిన దృశ్యం

పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (మార్చి 08)ః పరిగి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన హరి ఓం యాదవ్ స్వీట్ హౌస్ ను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రారంభించారు. ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సురేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, రాఘవపూర్ సర్పంచ్ జగన్, పిఎసిఎస్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, ఆంజనేయులు గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచామృతాలతో అభిషేకాలు

**● చీర్యాల్ శ్రీలక్ష్మినృసింహ్మ స్వామివారి ఆలయంకు పోటెత్తిన భక్తులు ● మహాశివరాత్రి రోజున శ్రీగంగా భ్రమరాంభిక సమేత మల్లిఖార్జున స్వామివారికి అభిషేకాలు నిర్వహించిన నవీన్ విట్టల్ దంపతులు**



శ్రీగంగా భ్రమరాంభిక సమేత మల్లిఖార్జున స్వామివారికి అభిషేకాలు చేస్తున్న నవీన్ విట్టల్ దంపతులు.



కీసర,మేజర్‌న్యూస్‌: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని చీర్యాల్ శ్రీలక్ష్మినృసింహ్మ స్వామి వారి ఆలయంలకు భక్తులు పోటెత్తారు. చీర్యాల్ ఆలయం పరిసరాలు హర హర మహాదేవా శంభోశంకర అంటూ శివనామ స్మరణతో మార్మోగాయి. ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఆలయ ప్రాంగణంలో శ్రీగంగా భ్రమరాంభిక సమేత మల్లిఖార్జున స్వామివారి నెలకొల్పారు. దీంతో భక్తులు అటూ శ్రీలక్ష్మీనృసింహ్మ స్వామివారిని ఇటూ శ్రీగంగా భ్రమరాంభిక సమేత మల్లిఖార్జున స్వామివార్లకు ప్రత్యేక నిర్వహించి భక్తి పారవైశ్యంలో మునిగిపోయ్యారు.

**స్వామివారి సేవల్లో సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ విట్టల్ దంపతులు...**

శ్రీ లక్ష్మీనృసింహ్మ స్వామివారిని, శ్రీగంగా భ్రమరాంభిక సమేత మల్లిఖార్జున స్వామివారిని రాష్ట్ర ల్యాండ్ రెవన్యూ రిజిస్టేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి నవీన్ విట్టల్ దంపతులు దర్శించుకున్నారు. పరమశివుడి అత్మలింగంకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన నవీన్ విట్టల్ దంపతులకు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, దర్మకర్త శ్రీహరిలు పూర్ణకుంభంతో సాదరంగా ఆహ్వానించి స్వామివారి ఆశిస్సులు అందజేశారు.

# అనుమతులు లేని ఆరు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పెద్దేముల్,మేజర్‌న్యూస్(మార్చి08)ఃపెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ శివారులో గురువారం సాయంత్రం 5 దాటిన తరువాత ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా 6 ట్రాక్టర్లు ఇసుక రవాణా చేస్తున్న క్రమంలో ఆరు ట్రాక్టర్లను పెద్దేముల్ పోలీసువారు పట్టుకొని వాటి పై కేసులు నమోదు చేయడం జరిగింది.పెద్దేముల్ ఎస్ ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం....

**పట్టుబడ్డ ట్రాక్టర్లు, యజమానుల వివరాలు**

1.టిఎస్345ఎస్‌టి7466తో పాటు ట్రాలీ నెం టిఎస్34 బిటిఆర్ 925(దుగ్గాపూర్ శ్రీనివాస్ తండ్రి హన్మయ్య)2. టిఎస్07ఈపి 9004తో పాటు ట్రాలీ నెం ఎపి28 ఎటి 9092 (దుగ్గాపూర్ వెంకటయ్య తండ్రి అనంతయ్య)3.టిఎస్ 34 టిడి 3104తో పాటు ట్రాలీ నెం ఎపి 34 టిడి 3105(గొడుగు సుదర్శన్ తండ్రి మొగులయ్య)4. టిఎస్31జి 7633తో పాటు ట్రాలీ నెం టిఎస్ 34 ఎట్రెన్సు 9089(సిద్దేశ్వర్ తండ్రి శివప్ప) 5.టిఎస్ 07యుసి 6800తో పాటు ట్రాలీ నెం టిఎస్07 యుసి 6794(నేనావత్ విజయ్ తండ్రి పెంట్యా నాయక్)6. ఎపి26 ఎఎస్ 8036తో పాటు ట్రాలీ నెం టిఎస్ 07 యుఎ 9935(గోరగుట్ట అనంతయ్య తండ్రి కిష్టప్ప). ఇకపై ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినమైన చర్యలు తప్పవని ఎస్ ఐ గిరి తెలిపారు.



పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్లు.



# భూకైలాస్‌లో కిటకిటలాడిన భక్తులు

**● బోనాలతో గిరిజన మహిళలు ● ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ● వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన శివ భక్తులు**



తాండూరు రూరల్ మేజర్‌న్యూస్ (మార్చి 08)ః మండల పరిధిలోని అంతారం తండాలో ద్వాదశ జ్యోతిర్లింగ దేవస్థానం భూకైలాస్‌లో భక్తులు కిటకిటలాడు తున్నారు. శుక్రవారం మహా శివరాత్రి పర్వది నం సందర్భంగా భూకైలాస్ లోని శివలింగానికి భక్తులు పూజలు చేశారు. కర్ణాటక, మహారాష్ట్రతో పాటు రంగారెడ్డి, మహబుబ్నగర్, వికారాబాద్ నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శివుడికి అభిషేకలు చేసి మొక్కులు తీర్చుకు న్నారు. నీటిమార్గం గుండా వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. శుక్రవారం భూకైలాస్ లోని మహా శివుడికి రుద్రాభిషేకం నిర్వహించారు. 12 జ్యోతిర్లింగా లకు అభిషేకంతో పాటు చండియాగం కార్యక్ర మాలు చేపట్టారు.తండాలోని భవానిమాత విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. తండాలోని మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చా అమ్మవారి చుట్టు ప్రదక్షణలు చేశారు. తాండూరుతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకోని ఉపవాస దీక్షలు విరమించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజార సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్రపతి అవార్డు గ్రహిత శంకర్నాయక్ పవార్, ఆలయ వ్యవస్థాపకులు వాసుపవార్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టారు. పట్టణ ఎస్ఐ కాశీనాథ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.





ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 08): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎస్. సైదులు మహిళా సిబ్బంది చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజే శారు. కార్యక్రమంలో ఎస్సైలు శ్రీకాంత్, రాము, ఏఎస్ఐ, కానిస్టేబుల్‌లు ఉన్నారు.

# శివనామస్మరణంతో మార్మోగిన దేవాలయాలు

**దామగుండం రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, నాయకులు

పూడూరు మేజర్ న్యూస్ (మార్చి 08)ః మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతు న్నాయి భక్తులు ఆలయాలకు తరలివచ్చి అభిషేకాలు పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు శివుడి అనుగ్రహం కోసం ఉపవాస దీక్షలు రుద్రాభిషేకాలు జాగరణలు చేశారు. మండల పరిధిలోని దామగుండం రామలింగేశ్వర స్వామిని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గం ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బాదం శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

